# బీఆర్ఎస్‌ను వీడను, బిజెపిలో చేరను

హైదరాబాద్, బతుకమ్మ :తాను బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి బీజేపీలోకి మారుతున్నానని కొన్ని వార్తా సంస్థల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా నిరాధారమని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. తాను జీవితంలో ఎప్పుడూ బీఆర్ఎస్ ను వీడనని, బీజేపీతో సహా మరే పార్టీలో చేరనని ఆయన స్పష్టం చేశారు. రాజకీయంగా తనను ఎదుర్కొనే దమ్ము లేక కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఒక పథకం ప్రకారం సాగిస్తున్న కుట్రలో భాగమే తనపై ఈ దుష్ప్రచారమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కంఠంలో ప్రాణమున్నంత వరకూ కేసీఆర్ బాట వీడనని, చివరి వరకు గులాబీ నీడలోనే రాజకీయాలు చేస్తానని ఆయనన్నారు. తాను రాజకీయ ఓనమాలు దిద్దుకున్న పార్టీ బీఆర్ఎస్ అని, తన రాజకీయ గురువు, ఆరాధ్య దైవం కేసీఆర్ అని జీవన్ రెడ్డి తెలిపారు. తాను బీజేపీలో చేరడానికి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని ఢిల్లీలో కలిసినట్టు కట్టుకథలు ప్రచారం చేసురున్నారని ఆయన మండిపడ్డారు. నిజానికి తాను ఏ కేంద్ర మంత్రిని కలవలేదని, తాను హైదరాబాద్ లోనే ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి ఫేక్ ప్రచారాలు మానుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

### ఆరుగురు ఐపీఎస్ అధికారులకు

## డీజీపీలుగా పదోన్నతి

ఈ మేరకు తాజాగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్టారావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం 1995, 1996 బ్యాచ్ లకు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారులకు డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హోదాకు ఎంపిక చేస్తూ పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీరి శెట్టి వెంకట శ్రీనివాస్ రావు(1995), స్వాతి లక్రా (1995), మహేష్ మురళీధర్ భగవత్ (1995), చారు సిన్హా (1996), అనిల్ కుమార్ (1996), వీసీ సజ్జనార్ (1996) లకు పదోన్నతి కల్పించినట్టు తెలిపారు. పదోన్నతి పొందిన తర్వాత కూడా ఈ అధికారులందరూ తమ ప్రస్తుత పోస్టులలోనే కొనసాగుతారని పేర్కొన్నారు.

## ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుంది

### జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు



కామారెడ్డి, బతుకమ్మ :ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో తోడ్పాటును అందిస్తుందని డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్నారు. మొహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని సొసైటీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం మండలంలోని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుల ఆధ్వర్యంలో వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# సమ్మె ఎఫెక్ట్.. బాన్సువాడ డిపోల్లోనే నిలిచిపోయిన బస్సులు

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేపడుతున్నారు. ఆ సమ్మెకు మద్దతుగా బాన్సువాడ ఆర్టీసీ కార్మికులకు బీజేపి పార్టీ మద్దతు తెలిపింది. ఈ సమ్మె సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆర్టీసీ కార్మికులు సకల జన సమ్మె నిర్వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పడంతో 2019లో సమ్మె చేశారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మా పార్టీ అధికారంలోకి వస్తే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం, ప్రభుత్వంలో విలీనం చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేనిచో కార్మికులు చేస్తున్న సమ్మెకు బాన్సువాడ బిజెపి నాయకులు సంపూర్ణ మద్దతు ఉంటుందని సమస్య పరిష్కరించే వరకు మేము ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికుల నాయకులు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ గజ్జల మహేష్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, మాజీ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుడ్ల శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు గుడుగుట్ల అనిల్, నాయకులు చీకట్ల రాజు, పాశం భాస్కర్ రెడ్డి, సామల శ్రీకాంత్, చంద్రశేఖర్ గౌడ్, ప్రదీప్ సింగ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, తరగతి గదులు తదితర వాటిని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. మౌలిక వసతులు, అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి ఆరా తీశారు. స్థానికంగా విద్యార్థులకు పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ పాఠశాలను ఆర్మూర్ పట్టణానికి తరలించే ప్రతిపాదనకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి కూడా ఆమోదం ఉందని నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో కలెక్టర్ ఆర్మూర్ పట్టణంలోని ప్రతిపాదిత భవనాన్ని సైతం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన చేశారు. ప్రస్తుతం నూత్ పల్లిలో ఉన్న భవనం కంటే ఇది సౌకర్యవంతంగా ఉంటుందని అధికారులు తెలుపగా, అవసరమైన మరమ్మతులు జరిపించాలని సంబంధిత



అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్మూర్ లోని నూతన భవనంలో పాఠశాలను మారుస్తున్న విషయం గురించి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తెలియజేస్తూ, వచ్చే విద్యా సంవత్సరంలో పూర్తి స్థాయిలో ప్రవేశాలు జరిగేలా చొరవ చూపాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్ 5వ తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. ఆంగ్లం, గణితం, తెలుగు సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి, విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేశారు. చక్కగా సమాధానాలు చెప్పిన విద్యార్థులకు బహుమతులు, చాక్లెట్లు అందించారు. అల్పాహారం, భోజనం రుచికరంగా ఉంటోందా? అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. చక్కగా చదువుకోవాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ఆర్.సీ.ఓ సత్యనాథ్ రెడ్డి, ఆర్మూర్ తహసీల్దార్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

### కేసులను నిర్దిష్ట గడువులోగా

## పూర్తి చేయాలి

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య




నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :పోలీస్ స్టేషన్ లో నమోదు అయ్యే ప్రతి కేసును ప్రాధాన్యతతో తీసుకుని నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని, కేసుల దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సీఎంఆర్ కేసులపై బుధవారం సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని విపులంగా పరిశీలిస్తూ, విచారణ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ సాక్ష్యాధారాల సేకరణలో నాణ్యత, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, సిబ్బంది పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్బిఐ ఇన్స్ పెక్టర్ కే.శ్రీధర్ రెడ్డి, ఎన్ఐబి ఇన్స్ పెక్టర్ ఎం.అశోక్, సి.సి.ఆర్.బి ఇన్స్ పెక్టర్ ఆర్.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డడ్లకు ఐదు కిలోల కడ్తా అడగడం అన్యాయం

### అదనపు కడ్తా లేకుండా దొడ్డడ్లను కొనుగోలు చెయ్యాలి

### రైతు జేఏసీ నాయకుల డిమాండ్



భీమ్ గల్, బతుకమ్మ :రాష్ట్ర ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలల్లో దొడ్డడ్ల కొనుగోలుకు క్వింటలకు ఐదు కిలోల కడ్తా ఇస్తేనే రైస్ మిల్లర్లు దించుకుంటారని లేని పక్షంలో దొడ్డు వడ్లు కొనుగోలు చేయడం కష్టమని కొనుగోలు ఏజన్సీ నిర్వాహకులు రైతులకు చెప్పడం అన్యాయమని భీమ్ గల్ టౌన్ రైతు జేఏసీ నాయకులు అన్నారు. ఈ మేరకు బుధవారం రైతు జే ఏ సీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన స్థానిక తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదనంగా తరుగు లేకుండ దొడ్డు వడ్లను సన్న వడ్లలాగే కొనుగోలును వెంటనే చేపట్టాలని వారు డిమాండ్ చేసారు.లేని పక్షంలో శుక్రవారం లేదు సోమవారం పెద్ద ఎత్తున రైతు ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్లు బొదిరే నర్సయ్య, నీలం రవిలు, బీయర్ ఎస్ సీనియర్ నాయకులు మూత లింబాద్రి, తదితర రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలి

### ఆర్ అండ్ బి అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సమీక్ష



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :రోడ్లు భవనాల శాఖ పరిధిలో కొనసాగుతున్న పనులు నాణ్యతతో చేపట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీయూ ఎఫ్ఐడీఎస్ కింద గతంలో రూ. 60 కోట్ల నిధులతో చేపట్టిన పనులను తొంద రగా పూర్తి చేయాలన్నారు. అలాగే ఎల్లమ్మ గుట్టలోని సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో గల బ్రిడ్జి పనుల పురోగతిని తెలుసుకున్నారు. నగరంలోని ఆర్య నగర్ రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి దత్తాత్రేయ మం దిరం వరకు రూ. 22 కోట్ల నిధులతో చేపట్టిన రోడ్డు పనులపై సమీక్షించారు. అలాగే నూతనంగా నగ రంలో చేపట్టే బీటీ రోడ్ల ప్రతిపాదనలను తయారు చేయాలని సూచించారు. సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ప్రజా అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ పారదర్శకంగా పనులు చేపట్టాలని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో రోడ్లు భవనాల శాఖ ఈ ఈ అజ్మీరా రాము, డిఈ ప్రవీణ్, ఏఈ సాయికుమార్ గుప్తా పాల్గొన్నారు.